నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
శనివారం | అక్టోబర్ 14, 2023 | www.navatelangana.com

జిల్లా నూతన ఎస్పీ గా హర్షవర్ధన్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ జిల్లా నూతన ఎస్పీగా హర్షవర్ధన్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం సైబరాబాద్ ట్రాఫిక్ డిసిపి 1 గా విధులు నిర్వహిస్తూ ఇక్కడికి వచ్చారు. 2018 సంవత్సరంలో ఐపీఎస్‌గా నియమితులైన మొట్టమొదట గ్రేహౌండ్స్‌లో పనిచేశారు. తరువాత మంచిర్యాల ఏఎస్పీగా, సైబరాబాద్ విధులు నిర్వహిస్తున్న వీరు హైదరాబాద్‌కు చెందినవారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్పీకే నరసింహతో పాటు నారాయణపేట, గద్వాల, నాగర్ కర్నూల్ జిల్లాల ఎస్పీలను ఎన్నికల కమిషన్ విధులకు దూరంగా ఉంచారు.



అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ - రాజాపూర్



రాజాపూర్ మండలంలోని బీబీనగర్ గ్రామానికి చెందిన పాత్లావత్ గోపాల్ (44) అనారోగ్యంతో మరణించారు. మృతికి పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి సంతాపం తెలిపారు. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాజాపూర్ మండల యువత విభాగం ప్రధాన కార్యదర్శి విజయ్ రాథోడ్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బాబీ రాథోడ్, వార్డు మెంబర్ విజయ్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు రాజు నాయక్, లక్ష్మణ్ నాయక్, పాండు నాయక్, పత్య నాయక్, శంకర్ నాయక్, ప్రభాస్ నాయక్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

సకాలంలో వర్షాలు రాక..

నీటివనరులు లేక సకాలంలో వర్షాలు రాక పత్తి, మిర్చి పంటలు ఎండుదశకు చేరుకున్నాయి. 40 రోజులుగా వర్షాల కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. పూత, కాత దశలో సాగు నీరు లేక పత్తి పంట ఎకరాకు 20 క్వింటాళ్లు రావల్సి ఉండగా మూడు నాలుగు క్వింటాళ్లకు మించి వచ్చే అవకాశాలు లేవని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎండుతున్న పంటలను కాపాడుకోవడానికి రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. చెరువులు, పిల్టర్ బోర్లనుండి సాగునీటిని అందిస్తున్నారు. అయినా ఇంకా 5 లక్షల ఎకరలాకు ఎటువంటి సాగు నీటి ఏర్పాట్లు లేవు. దీంతో ఈ ఏడాది ఖరీఫ్‌పై ఆశలు వదులుకునే స్థితి నెలకొందని రైతు సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

- 5 లక్షల ఎకరాల పంట ఎండు మొఖం
- వర్షం కోసం 40 రోజులుగా నిరీక్షణ
- లక్షల ఎకరాలలో ఎండుతున్న మిర్చి, పత్తి పంటలు
- నాగర్‌కర్నూల్, గద్వాలలో అధిక నష్టం
- ప్రత్యమ్నాయ చర్యల కోసం రైతుల పాట్లు

నవతెలంగాణ-
మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

నాగర్‌కర్నూల్ జిల్లాలో పత్తి, మర్చి పంటను అధికంగా సాగు చేస్తారు. నల్లభూములు ఉండే బిజనపల్లి, తాడూరు, తెలకపల్లి, తిమ్మాజిపేట మండలాల పరిధిలో పత్తి, మిర్చి పంటలు అధికంగా సాగువతాయి. ఈప్రాంతంలో కెఎల్ఐ ద్వారా కాల్వల ద్వారా పాలెం,నాగనూల్,నాగర్‌కర్నూల్ వంటి చెరువులను నింపుతున్నారు. నింపిన నీటిని పొలం పనులకు మళ్లించడానికి చిన్న కాల్వల నిర్మాణం జరగలేదు. దీంతో పంటలకు సాగునీరు అందే అవకాశాలు లేవు. నాగర్‌కర్నూల్ జిల్లాలో 2.50 లక్షల ఎకరాలలో పత్తి, లక్ష ఎకరాలలో మిర్చి పంటను సాగు చేశారు. పంటలు సాగు చేసిన తర్వాత బలమైన వర్షాలు కురువలేదు. ఈసాలు నీళ్ల ఆసాలు మీదికి పారలేదు. నీళ్ల లేక పత్తి కాయలు రాలిపోతున్నాయి. మిర్చి పంటలు ఎండిపోతున్నాయి.



మిర్చి పంట ఎకరాకు 50 వేల పెట్టుబడి పెడితే పత్తికి ఖర్చు 40 వేలు దాటింది. ఒక వర్షం వస్తే... ఉమ్మడి జిల్లాలో కోట్లలో ఆదాయం వస్తోంది. వర్షాలు లేకపోవలడంతో రైతులు ప్రత్యమ్నాయ సాగునీటికోసం ప్రయత్నాలు చేస్తున్నారు.ముఖ్యంగా బోరు బావులు, చెరువులు ఫీల్టర్ పాయింట్ల ద్వారా సాగునీటిని మళ్లించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు.

మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల,బాలనగర్, రాజాపూర్, భూత్పూర్, మూసాపేట మండలాల పరిధి లోనూ...పత్తి , మిర్చి పంటలు అధికంగా సాగు చేస్తారు. ఈ ప్రాంతానికి ఎటువంటి సాగునీటి ప్రాజెక్టులు లేవు. భూగర్భ జలాలు భారీగా పడి పడిపోయాయి. చెరువులు, కుంటలు ఇక్కడ కనిపించవు. ఖరీఫ్ పంటలు పూర్తిగా వర్షాదారం మీదనే ఆధారపడి సాగు చేస్తారు. ఇక గద్వాల, నారా యణపేట, వనపర్తి జిల్లాల పరిధి లోనూ.. ఇదే పరిస్థితి నెలకొంది. పంటలేవీ పూర్తి స్థాయిలో చేతికి వచ్చే స్థితి లేదు.



రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి

నాగర్‌కర్నూల్ జిల్లాలో వరి,పత్తి, మిర్చి పంటలను అధికంగా సాగు చేస్తారు. 40 రోజులుగా వర్షాలు లేక పంటలు ఎండుదశకు చేరుకున్నాయి. ముఖ్యంగా పత్తి ఇప్పటికే ఎండిపోయింది. చెట్టుకు నాలుగు ఐదు కాయలకు మించి లేదు. ఇక కాత దశలో ఉన్న మిర్చి సైతం నీరు లేక ఎండిపోతున్నది. ప్రభుత్వం వెంటనే స్పందించి పంట నష్టాన్ని పరిశీలించి పరిహారం చెల్లించేవిదంగా ప్రయత్నం చేయాలని కోరుతున్నాం.

కోడేరు శ్రీనివాసులు,
రైతు సంఘం జిల్లా కార్యదర్శి, నాగర్‌కర్నూల్



టీఆర్ఎస్‌లోకి చేరికలు



నవతెలంగాణ- రాజాపూర్

రాజపూర్ మండల నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు. మంగలి యాదగిరి, మంగలి ఆంజనేయులుతో సహా దాదాపు 70 మంది సభ్యులు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. రాజపూర్ మండల కేంద్రంలో జరుగుతున్న మండల ముఖ్య నాయకుల సమావేశంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. నూతన సభ్యులకు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

అభివృద్ధి పనులను ప్రజల వద్దకు తీసుకువెళ్లాలి : ఎమ్మెల్యే



నవ తెలంగాణ -బాలానగర్

రాష్ట్రంలో ఎన్నికలు దగ్గర పడుతున్న దృష్ట్యా జడ్చర్ల నియోజకవర్గాల అభ్యర్థులు ఓటర్లను ఆకర్షణ విధంగా ప్రభుత్వం చేసిన పలు అభివృద్ధి పనులను ప్రజల వద్దకు తీసుకువెళ్లాలని జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి శుక్రవారం రాజాపూర్ .బాలానగర్ మండలాలలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయా మండలానికి చెందిన ముఖ్య కార్యకర్తలు సర్పంచులు ఎంపీటీసీలు మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు అభిమానులు కార్యకర్తలు సమావేశాలకు హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ 9 ఏళ్ల పాలనలో ప్రభుత్వం చేసిన పలు అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకువెళ్లి కారు గుర్తుకే ఓటు వేసి మళ్లీ చంద్రశేఖర రావుల ముఖ్యమంత్రిని చేసి ఇంకా అభివృద్ధి పనులను చేయించుకునే బాధ్యత మన అందరిని ఆయన అన్నారు. జడ్చర్ల నియోజకవర్గంలో లక్ష మెజార్టీతో గెలిపించే బాధ్యత మీ అందరి పైనే ఉన్నదన్నారు.రైతులకు రైతుబంధు ఇచ్చాము గృహనీలకు 24 గంటల విద్యుత్ సరఫరా చేసాము మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి తాగునీరు ఇచ్చాము పెన్షన్లు పెంచాము ప్రాజెక్టులను నెలకొల్పాం. గ్రామాల మండలాల నుంచి గ్రామాల వరకు వీటి రోడ్లు వేశామని గిరిజన తండాలకు వీటి రోడ్లు సీసీ రోడ్లు అండర్ డ్రైనేజీ పనులను చేసి దేశంలోనే నెంబర్ వన్ గా ముందుకు సాగిన ఘనత మన తెలంగాణ ప్రభుత్వాన్ని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను ప్రజల వద్దకు తీసుకువెళ్లి ఓట్లు వేయిపించే బాధ్యత మీ పైనే ఉందని ఆయన అన్నారు. మీరు ఓట్లు వేయించండి అభివృద్ధి మేము చేస్తామని జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. ఆయన వెంట రాజాపూర్ లో జడ్పిటిసి కాత్రావత్ మోహన్ నాయక్. జీసిసి చైర్మన్ నాయక్. సర్పంచుల సంఘం అధ్యక్షుడు బచ్చిరెడ్డి. రమేష్ నాయక్. బాలానగర్లో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఈ శ్రీనివాసరావు. మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షుడు వెంకట చారి, మహబూబ్‌నగర్ జిల్లా గిరిజన నాయకుడు లక్ష్మణ్ నాయక్ ,గోపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి, నాగిరెడ్డి పలువురు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

సివిల్ సర్వీస్ కబడ్డికి జగన్మోహన్ గౌడ్ ఎంపిక

నవ తెలంగాణ -మహబూబ్ నగర్



ఈనెల 16 నుంచి 20వ తేదీ కొరకు ఢిల్లీలోని త్యాగరాజ స్టేడియం లో ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ కబడి గేమ్స్ లో ఆడడానికి జిల్లాకు చెందిన జగన్మోహన్ గౌడ్ ఎంపికయ్యారు. శుక్రవారం అతని జిల్లా వ్యాయామా ఉపాధ్యాయ సంఘం తరఫున సన్మా నించారు. తెలంగాణ రాష్ట్ర జట్టు కు ఆగస్టులో హైదరాబాదులో ఎల్బీ స్టేడియం లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో ఎంపిక జరిగినట్లు వారు తెలిపారు. జడ్పీ హెచ్ఎస్ ఆలూరు లో వ్యా యామ ఉపాధ్యా యునిగా పని చేయడం, వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షు నిగా కొనసాగుతున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాజవర్ధన్ రెడ్డి. జిల్లా గౌరవ అధ్యక్షుడు నిరంజన్రావు, వేణు గోపాల్,. శ్రీనివాసులు గౌడ్,. వడన్న ,.పరశురాం , రామేశ్వరయ్య , సెక్రటరీ రమేష్ బాబు అభినందించారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశ పెట్టాలి

- మాదిగ విశ్వరూప పాదయాత్రలో మందకృష్ణ మాదిగ



నవతెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

గత 35 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగలు చేస్తున్న పోరాటాల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చిన్నచూపు చూస్తున్నాయి. ఏబిసిడి వర్గీకరణ లేకపోవడం వల్ల విద్యావంతులైన మాదిగ సామాజిక వర్గానికి చెందిన వారికి రాజ్యాంగపరంగా రావలసిన రిజర్వేషన్లు అందడం లేదు. ఈసారి జరిగే పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణ బిల్లును వెంటనే ప్రవేశపెట్టాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. ఆయన అలంపూర్ నుండి హైదరాబాద్ వరకు చేపట్టిన మాదిగ విశ్వరూప పాదయాత్ర శనివారం నాగర్ కర్నూల్ చేరుకున్నది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో ఉన్నత పదవులు ఉన్న మాలలు ప్రభుత్వాలను ప్రభావితం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు రెక్కలు తప్ప ఆస్తులు లేని మాదిగల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వివక్ష కనబరుస్తున్నారని ఆయన మండిపడ్డారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలు అడుగని అనేక పథకాలను ప్రవేశ పెడుతూ ఏళ్ల తరబడి ఉద్యమాలు చేస్తున్న ఏబిసిడి రిజర్వేషన్లపై ఎందుకు స్పందించడం లేదని ఆయన ప్రశ్నించారు. ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్ ఎఫ్ఎ జె ఎఫ్ మాదిగ సామాజిక వర్గానికి చెందిన అనుబంధ సంఘాలు పాల్గొన్నారు.

ఉత్సాహంగా బతుకమ్మ వేడుకలు

నవతెలంగాణ- మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత అత్యంత ప్రజల ఆదరణ పొందిన పండుగలలో బతుకమ్మ ఒకటి. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండుగగా బతుకమ్మను గుర్తించింది. 9 సంవత్సరాలుగా బతుకమ్మను వివిధ రాజకీయ పార్టీలు ఎంతో ఆర్భాటంగా నిర్వహించిన సంఘటనలో ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం లక్షలు ఖర్చు చేసి బతుకమ్మ చీరలను పేద మహిళలకు పంచడం ప్రతి ఏడాది జరుగుతూ వస్తుంది. అక్టోబర్ 13వ తేదీ నుండి విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం దసరా సెలవులను ప్రకటించింది.శుక్రవారం జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వ కళాశాలలో ఎంతో హర్షా వటంగా బతుకమ్మ వేడుకలు జరుపుకున్నారు. రాజకీయ పార్టీలు మరిచి పోయిన విద్యార్థులు మాత్రం బతుకమ్మను మరచిపోయిన, విద్యార్థులు మాత్రం మన సాంప్రదాయాన్ని కొనసాగించడం అందరూ చర్చించు కుంటున్నారు.



ఎన్నికలలో మీడియా సెంటర్ పాత్ర కీలకం : కలెక్టర్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ఎన్నికలలో మీడియా సెంటర్ పాత్ర ఎంతో కీలకమని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ జి.రవినాయక్ అన్నారు.శుక్రవారం ఆయన సమీకృత జిల్లా అధికారి కార్యాలయంలోని మొదటి అంతస్తులో ఏర్పాటుచేసిన రాష్ట్ర శాసన సభ ఎన్నికల మీడియా కేంద్రాన్ని ప్రారంభించారు .మీడియా కేంద్రంలోనే ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ, సోషల్ మీడియా కమిటీల కార్యకలాపాలను సైతం కలెక్టర్ ప్రారంభించారు . ఎన్నికల షెడ్యూల్ విడుదలైన అనంతరం ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు వివిధ రకాల కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని సరైన విధంగా అమలు





చేసేం దుకు చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని, ఇందులో భాగంగానే మీడియా ద్వారా ప్రజలకు ఎప్పటికప్పుడు ఎన్నికల సమాచారాన్ని పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా తెలియజేసేందుకు మీడియా కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల కోసం చేసే ఏర్పాట్లతో పాటు,ఎన్నికలకు జరిగే విషయాలను, అదేవిధంగా కలెక్టరేట్లో జరిగే కార్యక్రమాలను మీడియా కేంద్రం ద్వారా తెలుసుకో వచ్చని తెలిపారు. దీంతోపాటు వివిధ రాజకీయ పార్టీలు ఎలక్ట్రానిక్ మీడియా, ప్రింట్ మీడియాలలో వచ్చే ప్రకటనల ముందస్తు అనుమతి కోసం ఎంసిఎంసి ద్వారా అనుమతులను మీడియా సెంటర్ నుంచి పొందవచ్చన్నారు.అదే విధంగా సోషల్ మీడియా ద్వారా వచ్చే మెసేజ్ లు వాటి ఆడిటింగ్ కు మీడియా సెంటర్ పనికొస్తుందని తెలిపారు. మీడియా కేంద్రంలో అవసరమైన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని ,ఇంకా ఏవైనా సౌకర్యాలు అవసరమైతే ఏర్పాటు చేస్తామని తెలియారు. మీడియా కేంద్రం నుండి మీడియాకు సమాచారాన్ని ఇవ్వడంతో పాటు, మీడియా ప్రతినిధుల నుండి సమాచారాన్ని సేకరించేందుకు ఇది ఒక చక్కని వేదికలా ఉపయోగపడుతుందన్నారు. మీడియా ప్రతినిధులు మీడియా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నామినేషన్ల మొదలుకొని ,మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ ఇంకా ఇతర ఇతర కార్యక్రమాలను బయట నుండి కవర్ చేసినప్పటికీ ,జిల్లా స్థాయిలో జరిగే అన్ని కార్యక్రమాలు ,కలెక్టరేట్ లో జరిగే కార్యక్రమాలు,మీడియా కేంద్రం నుండి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఎన్నికలను సజావుగా నిర్వహించడంలో మీడియా సైతం సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.జిల్లా రెవిన్యూ అధికారి కే వి వి రవికుమార్ ,సమాచార శాఖ సహాయ సంచాలకులు యు. వెంకటేశ్వర్లు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ ఇశ్రా నాయక్ ,మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ సభ్యులు నారాయణ, మరో సభ్యులు ఈ-జిల్లా మేనేజర్ చంద్రశేఖర్ ,ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా స్టాఫ్ రిపోర్టర్లు,ఫోటో,వీడియో జర్నలిస్టులు,తదితరులు పాల్గొన్నారు .

ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ దేశవ్యాప్తంగా అమలు చేయాలి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు

ఆత్మకూర్ :ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ దేశవ్యాప్త అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు అన్నారు. వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాల జనరల్ బాడీ సమావేశం వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు యస్.అజయ్ అధ్యక్షత శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆర్.వెంకట్ రాములు , జిల్లా సీనియర్ నాయకులు మహి మూద్ లు ప్రసంగిస్తూ, అన్ని రాజకీయ పార్టీలు తెలంగాణ రాష్ట్రంలో జరిగే శాసనసభ ఎన్నికల సందర్భంలో తమ తమ ఎన్నికల మేనిఫెస్టోలో వ్యవసాయ కార్మికులకు కూలి రేట్లు పెంచుతామని 1948 చట్టం అమలు చేస్తామని హామీ నిచ్చారని గుర్తుచేశారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి పెరుగు తున్న నిత్యవసర వస్తువుల ధరలకు సమానంగా కూలి రేట్లు పెంచాలన్నారు. ఉపాధి హామీలో ప్రతికూలికి ఏడాదికి 200 పని దినాలు కల్పించడంతోపాటు, రోజు కూలి 600 చెల్లిస్తామని రాష్ట్రంలోనూ అన్ని మున్సిపాలిటీలలో ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరిస్తామని అన్ని రాజకీయ పార్టీలు ఈ సందర్భంగా ప్రజలకు హామీ ఇవ్వాలన్నారు. భూమిలేని కూలీలకు కూలి బంధు పథకం



కూడా తెస్తామని మేనిఫెస్టోలో చేర్చుతామని అధికారంలోకి వచ్చినాక అమలు చేస్తామని ఈ సందర్భంగా ప్రజలకు తెలియజేయాలన్నారు. రాజ్యాంగం రిజర్వేషన్లు- ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ- సామాజిక న్యాయం, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ దేశవ్యాప్త అమలు కొరకు ఈనెల 15న హైదరా బాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగు దళిత సమ్మిట్ లో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సంఘం వనపర్తి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్.రాజు,మేకల ఆంజనేయులు. మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జగన్. కడియాల మోహన్, జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ప్రభుదాస్, రేపల్లె దేవదాస్. తదితరులు పాల్గొన్నారు.

అందరి చూపు.. జడ్చర్ల వైపు

- 18న కేసీఆర్ జడ్చర్ల రాక.
- నువ్వా నేనా అంటున్న నాయకులు.

నవ తెలంగాణ - బాలానగర్.

జడ్చర్ల నియోజకవర్గానికి టీఆర్ఎస్ నుంచి ప్రస్తుత ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి టికెట్ ఖరారు అయింది. జడ్చర్ల నియోజకవర్గంలో జడ్చర్ల. బాలానగర్. నవాబ్‌పేట, రాజాపూర్, మిడ్జిల్, ఊరు కొండ మండలాలలో ఇటీవల టీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పలు అభివృద్ధి పనులను జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలను ఒక్కొక్క రోజు 10 గ్రామాలలో ప్రారంభించారు. ఎన్నికల కోడ్ రావడంతో ప్రారంభోత్సవం శంకుస్థాపనలు నిలిపివేసి మండలాల వారీగా ముఖ్య కార్యకర్తల సమావేశాలను నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి అభ్యర్థి జనంపల్లి అనిరుద్ రెడ్డి ఖరారు అయినట్లు తెలిసింది. నాటి నుంచి నేటి వరకు జడ్చర్ల నియోజకవర్గంలో రాజాపూర్ మండలం రంగారెడ్డిగూడెం గ్రామానికి



చెందిన జనంపల్లి అనిరుద్ రెడ్డి. నాటి నుండి నేటి వరకు పార్టీలో చురుకుగా పనిచేస్తున్నారు. పార్టీని కాపాడుకుంటూ వచ్చినారు వైయస్సార్ షర్మిల పాదయాత్ర సమయంలో పార్టీలో ఆమె వెనుక ఉండి పాదయాత్రలో పాల్గొన్నారు.

ఆల్ ఇండియా కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ పాదయాత్రలో భాగంగా జడ్చర్ల తండా నుండి ఫరూక్నగర్ మండలం బూర్గుల గేటు వరకు పాదయాత్రలో పాల్గొని పార్టీని నడిపించిన వ్యక్తి జనంపల్లి అనిరుద్ రెడ్డి కొన్ని రోజుల కిందట జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎం చంద్రశేఖర్ కు టికెట్ ఇస్తున్నారని సమాచారం వచ్చింది కానీ ఎవ రనేది జడ్చర్లకు అభ్యర్థి తెలియదు. బీసీ అభ్యర్థి నుండి ఎడ్ల బాలవర్దన్ గౌడ్ ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీలో దిగనున్నారు. బీసీ అభ్యర్థి ఎడ్ల బాలవర్దన్ గౌడ్ ఇండిపెండెంట్గా పోటీపడే అవకాశాలు కనిపి స్తున్నాయి. అదేవిధంగా బహుజన సామాజిక పార్టీ నుంచి అభ్యర్థి ఒకరు ముందుకు రాబోతున్నట్లు తెలిసింది.బీజేపీ పార్టీ నుంచి బిత్తిరి సత్తి ఏ పార్టీ అయినా టికెట్ ఇస్తే ప్రజలకు సేవ చేసేందుకు రాష్ట్రంలో ఎక్కడైనా ముందుకు వస్తానని తెలిసింది. జడ్చర్ల నియోజకవర్గంలో మొత్తం నలుగురు అభ్యర్థులు పోటీపడే అవకాశాలు కనిపిస్తున్నాయి.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
శనివారం | అక్టోబర్ 14. 2023 | www.navatelangana.com

పూర్తయిన కానిస్టేబుల్ వెరిఫికేషన్ ప్రక్రియ

• జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి



నవతెలంగాణ- వనపర్తి

కానిస్టేబుల్ అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియ శుక్రవారంతో పూర్తయింది. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ రక్షిత కె మూర్తి ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్ ఆధ్వర్యంలో రెండవ రోజు కానిస్టేబుల్ వెరిఫికేషన్ ప్రక్రియ కొనసాగింది. శుక్రవారం 104 మంది అభ్యర్థులకు వెరిఫికేషన్ ఉండగా అందులో టిఎస్ఎస్పి అభ్యర్థులు 75 ఉండగా ఒక్కరు గైర్హాజరయ్యారు. 17 మంది ఫైర్ అభ్యర్థులు రావాల్సి ఉండగా అందరూ హాజరయ్యారు, ఒక్కరు జైలు వార్డెన్ అభ్యర్థులు ఉండగా ఒక్కరు హాజరయ్యారని తెలిపారు. 06 ఐటి అండ్ కమ్యూనికేషన్ అభ్యర్థులు, 04 ఎక్సైజ్ అభ్యర్థులు, ట్రాన్స్పోర్ట్ అభ్యర్థి ఒక్కరు ఉండగా అందరూ హాజరయ్యారు వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేసుకున్నారు. మొదటిరోజు సివిల్/ ఏర్ 131 అభ్యర్థులకు మొత్తం అభ్యర్థులు హాజరయ్యారు. హాజరైన వారందరి సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి అయినట్లు ఏ ఎస్ పి తెలిపారు. అభ్యర్థులందరికీ ప్రక్రియలో భాగంగా అనంతరం మెడికల్ టెస్టులను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఓ కార్యాలయం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ తాజ్ ద్దీన్, సూపరింటెండెంట్ ఇంతియాజ్, కార్యాలయ సిబ్బంది అశోక్ శెట్టి, మధు, పర్వేస్ , ప్రశాంత్, వినయ్ , ఆనంద్ రెడ్డి , రాము, అజయ్ కుమార్, స్వామి, శిరీష అఖిల రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీ అప్పలనాయుడు గారు సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ



నవతెలంగాణ- పెబ్బేరు

తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని ప్రగతి విద్యాలయం కరస్పాండెంట్ భీమ్ సాగర్ అన్నారు. శుక్రవారం మండలం వైశాఖపూర్ గ్రామం లోని ప్రగతి విద్యాలయంలో బతుకమ్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడబిడ్డలంతా కులమతాలకు అతీతంగా ఆనందంగా జరుపుకునే పూల పండుగ అని,తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి చాటే ప్రకృతి పండుగ అని, బతుకమ్మ పండుగ మన తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమయిన పండుగ పువ్వులను పూజించే సాంప్రదాయం ప్రపంచంలో మనం తెలంగాణలో మాత్రమే ఉండటం మనకు గర్వకారణం అన్నారు. పువ్వులను పేర్చి మధ్యలో ఉంచి ఆడబిడ్డలంతా చుట్టూచేరి బొడ్డెమ్మలు వేస్తూ...నిష్ఠగా తొమ్మిది రోజులు గౌరీదేవిని పూజిస్తారు. మన తెలంగాణ సమ సంస్కృతిని చాటడంలో బాగంగా శుక్రవారం వై శాఖాపూర్ ప్రగతి విద్యాలయంలో బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల యాజమాన్యం,సిబ్బంది,విద్యార్థులు పాల్గొని ఆనందంతో పువ్వుల బతుకమ్మను పూజించారు.

నేటి నుంచి గ్రామాలల్లో ఉపాధి హామీ పథకంపై సోషల్

నవతెలంగాణ- వీపనగండ్ల



మండలంలోని ఆయా గ్రామాలలో ఉపాధి పథకంలో 2022, 23 ఆర్థిక సంవత్సరంలో చేపట్టి నాలుగు కోట్ల 75 లక్షల తో చేపట్టిన పనులపై సోషల్ ఆడిట్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఎంపీ డీవో కథలప్ప ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. మండలంలోని గ్రామ పంచా యతీ లో ఏడు బృందాలు ఏర్పడి మూడు నాలుగు రోజులపాటు పనులపై పరిశీలన చేయడం జరుగుతుందన్నారు. సోషల్ ఆడిట్ కార్యక్రమం రావాలి అనుగుణంగా లోబడి నిర్వహించడం జరుగుతుందన్నారు ఆ గ్రామాల ప్రజలు సహకరించాలని కోరారు

ఉరేసుకొని వ్యక్తి మృతి.. కేసు నమోదు..

నవతెలంగాణ వెల్దండ

వెల్దండ మండల పరిధిలోని బర్కత్ పల్లి గ్రామానికి చెందిన బొజ్జయ్య (40) గురువారం రాత్రి ఇంట్లో ఉరి వేసుకొని మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. వెల్దండ ఎస్ఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. కొత్త బొజ్జయ్య గురువారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. గ్రామస్తుల సమాచారం మేరకు సంఘటన స్థలానికి వెళ్లి పంచనామా నిర్వహించి వచ్చే చిన్న కూతురు ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు

ప్రతిపక్ష పార్టీలు ప్రాజెక్టులకు సహకరించాలి

• ముఖ్య కార్యకర్తల సమావేశంలో గువ్వల బాలరాజు

నవతెలంగాణ - ఉప్పునుంతల

ముఖ్య కార్యకర్తల సమావేశంలో శుక్రవారం పాల్గొని పార్టీకి కొండంత ధైర్యమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు అన్నారు. ఉప్పునుంతల మండల కేంద్రంలో 30 పడకల నూతన ప్రభుత్వ ఆసుపత్రి భవనాన్ని ప్రారంభించుకున్నట్లు వివరించారు. ఇతర ప్రతిపక్ష పార్టీలు ప్రాజెక్టులకు సహకరించాలనీ, కాళ్ళలో కట్టెలు పెట్టరాదని ప్రతిపక్ష పార్టీలకు సూచించారు. జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన అపర భగీరథుడు, దశాబ్దాల కలను సాకారం చేసి బంగారు తెలంగాణకు బాటలు వేసి దేశమే తెలంగాణ రాష్ట్రం వైపు చూసేలా అభివృద్ధికి శ్రీకారం చుట్టిన మహానేత సిఎం కేసీఆర్ అని పేర్కొన్నారు. ఇక్కడి నాయకులు వారి స్వలాభం కోసం ప్రజలను ఇబ్బందులకు గురి చేసి దౌర్జన్యం చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ శ్రీమతి అరుణ, చైర్మెన్ సత్తు భూపాల్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు కొత్త రవీందర్ రావు, పాలశీతలీకరణ చైర్మెన్ కట్టా గోపాల్ రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు బాలు నాయక్, టౌన్ అధ్యక్షులు శ్రీను ముదిరాజ్, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



బద్రీనాథ్‌కు ఘనంగా నివాళి



నవ తెలంగాణ- వీపనగండ్ల

మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో విధులు నిర్వహించిన ఎంపీఓ, బద్రీనాథ్ దశదిన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఎంపీడీవో కథలప్ప, పంచాయతీ కార్యదర్శులు పూలమాలవేసి, అర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు ఈ కార్యక్రమంలో, జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్, కంప్యూటర్ ఆపరేటర్ అమీర్, కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, శ్యాంసుందర్, నరేష్, కురుమయ్య, రాజు నాయక్, బాల శేషు, విక్రమ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి

• జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



నవతెలంగాణ- వనపర్తి

పోలింగ్ కేంద్రాల్లో ఉండవలసిన కనీస మౌలిక వసతులు ప్రతి పోలింగ్ కేంద్రంలో ఉండేవిధంగా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ సూచి ంచారు. శుక్రవారం ఉదయం వనపర్తి జిల్లాలోని మున్సిపాలిటీ, గ్రామ మండల స్థాయిలో నీ వివిధ పోలింగ్ కేంద్రాలను సందర్శించి మౌలిక సదుపాయాలు పరిశీ లించారు. వనపర్తి పట్టణంలోని ఉర్దూ మీడియం కళాశాలలో రెండు పోలింగ్ స్టేషన్లు, నూతన గ్రంథా లయంలో ఒక పోలింగ్ స్టేషన్ పరిశీలించారు. అనంతరం పెద్దమందడి మండలంలోని బలిజపల్లి గ్రామంలో రెండు పోలింగ్ స్టేషన్లు, పామిరెడ్డిపల్లి గ్రామంలో నాల్గు పోలింగ్ స్టేషన్లను పరిశీలించిన కలెక్టర్ పామిరెడ్డిపల్లి లో మరుగుదొడ్లు సరిగ్గా లేవని వాటిని వెంటనే మరమ్మతులు చేయించి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. వీరాయి పల్లి గ్రామంలో ఒక పోలింగ్ స్టేషన్, ఘనపురం మండలంలోని కోతులకుంట తాండ లో ఒక పోలింగ్ స్టేషన్ను పరిశీలించారు. కోతులకుంట తాండా లో వెంటనే మరుగుదొడ్లు కట్టించాలని సంబంధిత ఎంపీడీఓ, పంచాయితీ కార్యదర్శిని ఆదేశించారు. ఘనపురం మండల కేంద్రంలో నాల్గు పోలింగ్ స్టేషన్లు సందర్శించారు. ప్రతి పోలింగ్ స్టేషన్ లో విద్యుత్, మరుగుదొడ్లు, మంచినీరు, సరైన వెలుతురు, దివ్యాంగులకు ర్యాంప్ తదితర వసతులు ఉండాలని ఆదేశించారు. వనపర్తి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్, పెద్దమందడి, ఘనపురం తాసిల్దార్లు పాండు, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సదాసీదాగా జిల్లా ప్రజా పరిషత్ స్థాయి సంఘాల సమావేశం



నవతెలంగాణ వనపర్తి

వనపర్తి జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జిల్లా ప్రజా పరిషత్ స్థాయి సంఘాల సమావేశం సాదాసీదాగా కొనసాగింది. (6)ఆరవ, (1)ఒకటవ, (7)ఏడవ, స్థాయి సంఘ సమావేశం నిర్వహించారు. జిల్లా ప్రజా పరిషత్ వనపర్తి (6)ఆరవ స్థాయి సంఘం (సాంఘిక సంక్షేమం) సమావేశం కాత్రావత్. లక్ష్మి జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు (జడ్పిటిసి) పానగల్ అధ్యక్షతన జరిగింది. జిల్లా ప్రజా పరిషత్ వనపర్తి (1)ఒకటవ (ప్రణాళిక మరియు ఆర్థిక) (7 ఏడవ(నిర్మాణ పనులు), స్థాయి సంఘంల సమావేశం ఎం. భార్గవి జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు (జడ్పిటిసి) గోపాల్పేట్, సామ్య, జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు (జడ్పిటిసి) ఘన్పూర్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో సంబంధిత జిల్లా అధికారులు పాల్గొని జిల్లాలోని శాఖల వారీగా చేపడుతున్న సాంఘిక సంక్షేమ కార్యక్రమాలను సమావేశంలో వివరించారు. వనపర్తి జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి మాట్లాడుతూ జిల్లా గిరిజన సంక్షేమ అభివృద్ధి శాఖ జిల్లాలో చేపడుతున్న గిరిజన వసతి గృహంలో నిర్వహణ, కళాశాలల వసతి గృహములు, కార్పొరేట్ విద్య, గిరిజనుల పదవ తరగతి ఉత్తీర్ణత, ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలు, గిరిజన అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి, ఉచిత విద్యుత్, పోడు భూములు, గిరిజనులకు అందిస్తున్న ఎకనామికల్ సపోర్ట్ స్కీం ల గురించి వివరించారు. వనపర్తి జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి మాట్లాడుతూ బీసీ సంక్షేమ శాఖ ద్వారా అందిస్తున్న కార్యక్రమాలు పోస్ట్ మెట్రిక్ కళాశాల వసతి గృహాల నిర్వహణ, కార్పొరేట్ విద్య, బిసి లా - గ్రాడ్యుయేట్ విద్యార్థులకు న్యాయ పరిపాలనలో శిక్షణ, కళ్యాణ లక్ష్మి పథకం అమలు, కులాంతర వివాహాల ప్రోత్సాహక బహుమతులు, మహాత్మ జ్యోతిబాపూలే ఓవర్సీస్ విద్యానిధి, దోబీ ఘాట్ పథకము, బీసీ కార్పొరేషన్ కుమ్మరి చేతివృత్తుల వారికి సబ్సిడీ పథకాలు, ఉచిత విద్యుత్ చేతివృత్తులకు 100 శాతం సబ్సిడీ పథకాలను వివరించారు. 1)ఒకటవ (ప్రణాళిక మరియు ఆర్థిక) (7 ఏడవ(నిర్మాణ పనులు), స్థాయి సంఘంల సమావేశ కార్యక్రమంలో జడ్పీ సీఈవో శ్రవణ్ కుమార్, మల్లయ్య జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ పి ఐ యు డివిజన్ వనపర్తి, టి మెగా రెడ్డి కార్యనిర్వాహక మిషన్ భగీరథ ఇంట్రా విభాగం వనపర్తి, నరసింహులు నీటిపారుదల శాఖ అధికారి, నాగేంద్ర కుమార్ పర్యవేక్షణ అభియంత, ఆపరేషన్ సర్కిల్ టి ఎస్ ఎస్ పి డి సి ఎల్, బి. దేశ్య కార్యనిర్వాహక రోడ్లు మరియు భవనముల శాఖ వనపర్తి.ప్రజా ప్రతినిధులు, జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆరవ స్థాయి సంఘం (సాంఘిక సంక్షేమం) సమావేశం

కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ కో ఆపెన్ సభ్యులు ఎండి. మునీరుద్దీన్, జిల్లా పరిషత్ సీఈవో శ్రవణ్ కుమార్, ఏ నుషిత జిల్లా షెడ్యూలు కులాల అభివృద్ధి అధికారి, ఎం మల్లికార్జున్ జిల్లా కార్యనిర్వాహక సంచాలకులు షెడ్యూలు కులాల సేవ సహకార సంఘం లిమిటెడ్ వనపర్తి, ఎం శ్రీనివాస్ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి వనపర్తి, బీరం సుబ్బారెడ్డి జిల్లా బీసీ అభివృద్ధి మరియు బీసీ సంక్షేమ అధికారి, శ్రీమతి పద్మావతి జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ,ప్రజా ప్రతినిధులు, జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్‌దే అధికారం



నవతెలంగాణ - మదనాపురం

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ అధికారం లోకి వస్తుందని మండల ప్రధాన కార్యదర్శి జగదీష్ అన్నారు.మదనాపురం మండల కేంద్రంలో ప్రజలకు కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలపై శుక్రవారం అవగాహనా కల్పిస్తూ మాట్లాడారు.500 లకే సిలిండర్, ఇందిరమ్మ ఇండ్లకు ఐదు లక్షలు, యువతకు చేయూత తదితర వంటి పథకాల పై వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పాలనపై ప్రజలు విసుగు చెందా రన్నారు.కాంగ్రెస్ అదికారంలోకి వస్తేనే అన్ని రంగాలు అభివృద్ధి చెందు తాయని భావిస్తున్నారన్నారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మహేష్ కుమార్, పట్టణ అధ్యక్షులు రామకృష్ణ, నాయకులు శేఖర్ రెడ్డి. కోటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ పట్టణ అధ్యక్షుడు టిఆర్ఎస్ లో చేరలేదు

నవ తెలంగాణ మహబూబ్ నగర్

పాలమూరు పట్టణం 22వ వార్డుకు చెందిన బిజెపి నాయకులు పట్టణ అధ్యక్షుడు శ్రీనివాసులు బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు వచ్చిన వార్త తప్పుడు వార్త అని దాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని భారతీయ జనతా పార్టీ పాలమూరు పట్టణ అధ్యక్షుడు నారాయణ యాదవ్ అన్నారు. శుక్రవారం బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీలో పనిచేసిన కార్యకర్తలను కొందరు మంత్రితో మెప్పుకోసం బిఆర్ఎస్ కండువాలు మంత్రి చేత కప్పించి కప్పి బిజెపి కార్యకర్తలు బి ఆర్ ఎస్ లో చేరినట్లు సోషల్ మీడియాలో, మీడియాలో, పత్రికల్లో తప్పుడు వార్తలు ప్రచారం చేయడం తగదని హెచ్చరించారు. మంత్రిగారు మందెవరు తానవరో ఎవరో గుర్తించి కండువాలు వేస్తే బాగుంటదని సూచించారు. పత్రిక సమావేశంలో బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు రమేష్ ,పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీశైలం యాదవ్, దోమ లక్ష్మీనారాయణ, భగీరథ కాలనీ శక్తి కేంద్రం ఇన్చార్జ్ దామరగిద్ద హరినాథ్ ,ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

టికెట్ ఎవరికి వచ్చినా... సహకరిస్తా

• తనపై వస్తున్న విమర్శలు సరికాదు
• ప్రజాసేవ తప్ప మరో వ్యాపకం లేదు
• టికెట్ అడగడంలో తప్పేంటి
• ఎమ్మెల్సీ కుచుకుళ్ల దామోదర్‌రెడ్డి



నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

టికెట్ ఎవరికి వచ్చినా... సహకరిస్తానని ,తనపై వస్తున్న విమర్శలు సరికాదని ఎమ్మెల్సీ కుచుకుళ్ల దామోదర్‌రెడ్డి అన్నారు. ప్రజాసేవ తప్ప మరో వ్యాపకం లేదు. 30ఏళ్ల రాజకీయ జీవితంలో పారదర్శకంగా పనులు చేసి ఈ నియోజకవర్గ ప్రజల గుండెల్లో ఉన్నాను. తనపై ఎవరెన్నీ విమర్శలు చేసినా... ప్రజలే న్యాయ నిర్ణేతలని ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి అన్నారు. ఆయన నవతెలంగాణతో ప్రత్యేకంగా మాట్లాడారు. నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యేగా కాంగ్రెస్ అదిష్టానం ఎవరికి టికెట్ ఇచ్చినా నేను మద్దతు ఇస్తానని తెలిపారు. నాకుమారుడు సైతం టికెట్ అడుగుతున్నాడు. టికెట్ విషయంలో మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డి అవకాశమిస్తే.. బేషరతుగా సపోర్టు చేస్తానని తెలిపారు. నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే ఆగడాలను అంతం చేయడానికి ఇరువర్గాలు కలిస్తేనే... సాధ్యమౌ తొందన్నారు. ఇటువంటి విధానాలను అంతం చేయడానికి ఐక్యంగా ఉండాల్సిన సమయం ఆసన్నం అయ్యిందని ఆయన ప్రతి ఒక్కరికి విజ్ఞప్తి చేశారు.

దేవరకద్ర టికెట్ ఎవరికొచ్చినా పార్టీకి కష్టపడతారా...?

• ఇప్పటికే వర్గాలుగా ముమ్మర ప్రచారాలు..
• పావులు కదుపుతున్న అధికార పార్టీ నాయకులు...



నవతెలంగాణ - మదనాపురం

దేవరకద్ర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా టికెట్ ఎవరికొచ్చినా శ్రేణులు ఆ పార్టీ కోసం కష్టపడతారా అంటూ పలువురు నోట్లో పలు రకాలుగా దుమారం లేపుతున్నాయి. నియోజకవర్గ తరుపున టికెట్ ఆశిస్తూ నలుగురు నేతలు కాటం ప్రదీప్ కుమార్ గౌడ్, జి.మధుసూదన్ రెడ్డి, అరవింద్ కుమార్ రెడ్డి,కొండా ప్రశాంత్ రెడ్డి,దరఖాస్తు చేసుకున్నప్పటికీ అధిష్టానం ఎవరి పేరును వెల్లడిస్తోందోనని ఆందోళన చెందుతున్నారు. ఎవరిని కాకుండా ఏఐసిసి స్క్రీనింగ్ మదిలో నూతన పేరు రావడం కూడా కొందరిలో కలవరం మొదలైనట్లు తెలుస్తుంది. నియోజకవర్గ నేతల్లో ఎవరి ఆశా వారికి ఉన్నా...మండలాల్లో మాత్రం నాయకులు గెరై గీసుకున్నట్లు ఉంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.దీన్ని ఆసరాగా చేసుకుని అధికార పార్టీ నాయకులు కాంగ్రెస్ లోని కొందరితో మంతనాలు జరుపుతూ సఖ్యత కుదుర్చుకుంటున్నట్లు వెల్లడిస్తున్నారు.ప్రతీ సారి నిదానంగా వెలువడే కాంగ్రెస్ టికెట్ పట్ల కొందరు అసహనంతో ఉండటమే కాకుండా.. టికెట్ ఏ నాయకుడికి వచ్చినా మిగతా నాయకుల సపోర్టు లభించదనే నెపంతో నిరాశకు గురవుతున్నట్లు ఆరోపిస్తున్నారు.అధికార పార్టీ హామీల అమలు ఏమో కానీ కాంగ్రెస్ తీరు పట్ల మాత్రం చేతులు ముడుచుకోక తప్పదని అసహనం వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గ కాంగ్రెస్ నేతలు ఒక్కటి కాకపోతే మండలాల్లో అసంతృప్తుల మధ్య దెబ్బ పడుతుందని అలాంటప్పుడు పార్టీకే నష్టం వాటల్లుతుందంటున్నారు. ఇప్పటికైన నాయకులు కనువిప్పు కలిగి వీరితో పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. నేతలందరూ నాయకులు,కార్యకర్తలతో మమేకం కావాలని... లేకపోతే పార్టీకి ఇబ్బందులే కాకుండా అభ్యర్థి కూడా బోల్తా పడాల్సి వస్తుందని సూచిస్తున్నారు.

ప్రతి ఒక్కరూ జ్వరాలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

• సురేందర్ గౌడ్



నవ తెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో శుక్రవారం మూడో వార్డు నందు తిపుడంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది వారి ఆధ్వర్యంలో యాంటీ లార్వా సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య సూపర్వైజర్ సురేందర్ గౌడ్ వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిమెంట్ ట్యాంకీలలో.నీళ్ల డబ్బాలో నీరు నిలవకుండా చూసుకోవాలని, దోమలు రాకుండా సాయంకాలం పూట వేపాకు పొగా వేసుకోవాలని, మరియు దోమతెరలు వాడాలని సూచించారు. దోమల వలన డెంగ్యూ ,మలేరియా, చికెన్ గున్యా జ్వరాలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఇట్టి కార్యక్రమంలో,విజయ్, ఇమ్రాన్, వార్డు పాల్గొన్నారు.

పెబ్బేరు : పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మున్సిపల్ పరిధిలోని ఆరోగ్య ఉప కేంద్రం పెబ్బేరులో 10 వార్డ్, లో జరుగుతున్న యాంటీ లార్వా సర్వే ను పరిశీలిస్తున్న హెల్త్ సూపర్ వైజర్ సూర్య నారాయణ. సిమెంట్ ట్యాంక్ లో, పులా కుండీలో, ఎయిర్ కూలర్, వాటర్ డబ్బలో నీరు నిలవకుండా ఉండాలన్నారు. అలాగే దోమలు రాకుండా సాయంకాలము సమయములో వేపాకు పొగ వేసుకోవాలి మరియు దోమ తెరలు వాడాలి. డెంగ్యూ, మలేరియా, చికున్ గున్యా వంటి జ్వరాలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, వెంకటమ్మ బ్రీడింగ్ చెక్కర్ నరసింహ వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.



కాంగ్రెస్ గూటికి..

మార్కెట్ వైస్ చైర్మన్, డిప్యూటీ సర్పంచ్

ఉప్పునుంతల : మండల పరిధిలోని పెనిమిళ్ళ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు మార్కెట్ వైస్ చైర్మన్ జక్కా చంద్రశేఖర్ రెడ్డి, డిప్యూటీ సర్పంచ్ స్వాతి అశోక్ గౌడ్, అనుచరులు బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి గురువారం కాంగ్రెస్‌లో చేశారు. డీసీసీ అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు కట్ట అనంతరెడ్డి, ఎంపీపీ అరుణ నరసింహారెడ్డి, జడ్పిటిసి అనంత ప్రతాప్‌రెడ్డి, అచ్చంపేట జడ్పిటిసి మంత్ర నాయక్, అచ్చంపేట మాజీ మార్కెట్ చైర్మన్ సీఎం రెడ్డి, వంగూరు మండల జడ్పిటిసి కేవిఎన్ రెడ్డి, అడ్వకేట్ కొయ్యల శ్రీనివాస్, అడ్వకేట్ రాజేందర్, జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రేనయ్య, అచ్చంపేట అసెంబ్లీ యువజన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెజిడెంట్ క్యామ మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుదాం

ఉప్పునుంతల : మండల పరిధిలోని వెల్టూర్ గ్రామంలో శుక్రవారం రెడ్డి జాగృతి నాయకులు దేరెడ్డి నాగిరెడ్డి, వంగ ప్రదీప్‌రెడ్డి మాట్లాడుతూ రెడ్డి కార్పొరేషన్ ప్రకటిస్తే పేద రెడ్డి యువతకు ఎంతో ఉపయోగపడుతుందని కానీ 2018 ఎన్నికలలో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తానని చెప్పి ఐదు సంవత్సరాలు గడుస్తున్నా కార్పొరేషన్ ఏర్పాటు చేయకపోవడంతో తెలంగాణ ప్రభుత్వం రెడ్లను నమ్మించి మోసం చేసిందన్నారు. మళ్లీ ఎలక్షన్‌లు వస్తున్నా హామీ హామిగానే ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెపుతామని ఒక ప్రకటనలో తెలిపారు.

బాధిత కుటుంబానికి నాగం శశిధర్ రెడ్డి పరామర్శ



బిజినేపల్లి : మండల పరిధిలోని మంగనూరు గ్రామానికి చెందిన మాజీ జడ్పీటీసీ పరుశరాములు వదినమ్మ చిన్నగాళ్ల చంద్రమ్మ మృతి చెందారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ నాగం శశిధర్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి ఆమె భౌతిక కాయనికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆయనతో పాటు డీసీసీ ప్రధాన కార్యదర్శి అర్థంరవి, నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు తిమ్మాజీపేట పాండు, బిజినాపల్లి మండల అధ్యక్షుడు మిద్దె రాములు, మాజీ ఉపసర్పంచ్ కుర్మయ్య, సీనియర్ నాయకులు డి.కొండయ్య, ఎక్స్ జడ్పిటిసి, ఎంపీటీసీ చంద్రలేఖ, ఎక్స్ ఎంపిటిసి కృష్ణారెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, జాల నాగయ్య, లక్ష్మణ్, భీముడు, సత్యం, శ్రీరాములు, మాసయ్య, ఆశన్న, పాల్గొన్నారు.

జిల్లా ఉపాధ్యక్షుడిగా బంగారి పర్వతాలు



బిజినేపల్లి : నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు, ఏఐసీసీ అబ్సెర్వర్, నాగర్‌కర్నూల్ పార్లమెంటరీ ఇంచార్జి డాక్టర్ వంశీకృష్ణ శుక్రవారం బంగారి పర్వతాలును నాగర్‌కర్నూల్ జిల్లా డిసీసీ ఉపాధ్యక్షులుగా నియమిస్తూ నియామక పత్రం అందజేశా రు. బంగారి పర్వతాలు మాట్లాడుతూ, కాంగ్రెస్ గెలుపు కోసం తన వంతుగా పని చేస్తానని, కాంగ్రెస్ కార్యకర్తలకు విన్నుదంటి ఉంటానని, కార్యకర్తలకు మనోధైర్యాన్ని కల్పిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

21న మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల ఎన్నికలు

కందనూలు : నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల జిల్లా భవనంలో శుక్రవారం నాగర్‌కర్నూల్ జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలు నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, అచ్చంపేట, కొల్లాపూర్ నియోజక వర్గాల్లో మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలు 223 కలిపి జిల్లా కమిటీలో భాగంగా జిల్లా అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, కార్యదర్శి, డైరెక్టర్‌లు 11 మందికీ ఎన్నిక ఉంటుందని ఎన్నికల అధికారి రఘునాథ్ రావు తెలిపారు. అదేవిధంగా 223 చెరువు మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల అధ్యక్షులకు మాత్రమే ఎన్నికల్లో పోటీ చేసే అర్హత వారికి మాత్రమే ఉంటుందని, 17న ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 1గంటల వరకు నామినేషన్ దాఖలు చేసుకోవాలి. అదే రోజు మధ్యాహ్నం 3గంటల నుంచి 5గంటల వరకు విత్ డ్రా, స్క్రూటినీ ఉంటుందని, 21న ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 1గంటల వరకు ఎన్నికలు, అదే రోజు ఎన్నికల ఫలితాలు మధ్యాహ్నం 2గంటల తరువాత ఫలితాలు ఉంటాయని ఎన్నికల అధికారి రఘునంద్ రావు, ఎన్నికల అసిస్టెంట్ డైరెక్టర్ సందీప్ తెలిపారు. కార్యక్రమంలో చీఫ్ ప్రమోటర్ వాకిటి ఆంజనేయులు, ప్రమోటర్‌లు అల్లోజీ, సహదేవుడు, పెబ్బేటి నిరంజన్, ఈశ్వర్, శాంతమ్మ, జిల్లా యువ నాయకుడు హరికృష్ణ, ముదిరాజ్, తవిటి నిరంజన్, తాడుర్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, బంగారయ్య, యనమోని తిరుపతయ్య, చాపల స్వామి,చెన్న కేశవులు, రమేష్, నిరంజన్, బాలస్వామి, రామకృష్ణ, జగన్, శివ, వెంకటయ్య, లక్ష్మయ్య, ఉషేందర్, నిరంజన్, పాపగల్ వెంకటయ్య, కృష్ణయ్య, మహేష్, అంజి, రాము పాల్గొన్నారు.

'ఆపదలో ఉన్నవారికి అండగా కాంగ్రెస్'

ఊరుకొండ : ఆపదలో ఉన్న బడుగు బలహీన వర్గాల పేదలకు కాంగ్రెస్ ఎల్లవేళలా అండగా ఉంటుందని ఊరుకొండ మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రానికి చెందిన దార కోటమ్మ(56) అనారోగ్యంతో బాధపడుతు మృతి చెందారు. స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా ఈ విషయం తెలుసుకున్న మాధారం సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ద్యాప నిఖిల్ రెడ్డి రూ.5వేలు, మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకులు వంగ సంతోష్ రెడ్డి పేదలకు ఆర్థిక సహాయం చేయాలనే సంకల్పంతో తన వంతుగా మృతురాలి కుటుంబానికి రూ.3వేలు అందజేశారు. మొత్తం రూ.8వేలు మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొమ్మగోని వెంకటయ్య గౌడ్, సీనియర్ నాయకులు విరస్వామి, చంద్రయ్య యాదయ్య, రాధకృష్ణ, సేవదళ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుబ్బ యాదయ్య, సేవాదల్ మండల అధ్యక్షులు పోలే గణేష్, టౌన్ అధ్యక్షుడు అరిఫ్, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శిలు డి.రాజు, ఆదినారాయణ, ఆకుల దయాకర్, బాలస్వామి, దార దాసు, బంగారి పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

వంగూరు : మండల కేంద్రానికి చెందిన గాజుల మల్లయ్య మృతి చెందిన విషయం తెలుసుకొని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ వారి ఇంటికి వచ్చి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రమేష్ గౌడ్ యాదగిరిరావు కర్నాటి గెలువ య్య జనార్ధన్ శివశంకర్ ఖయ్యూం దశరథం పిట్టల రమేష్ రఫీ జంగయ్య నందు శ్రీను గపూరు, జంగయ్య శేఖర్ ఉన్నారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

పెద్దకొత్తపల్లి : బీఆర్ఎస్ అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డి గెలుపు కోసం శుక్రవారం మండల పరిధిలోని గంట్రావుపల్లి గ్రామంలో బీఆర్ఎస్ యువ నాయకులు గుంటి శేఖర్ ఆధ్వర్యంలో వివిధ గ్రామాల యువకులు ఇంటింటి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో గంట్రావుపల్లి యువ నాయకులు గుంటి శేఖర్, చిన్న కొత్తపల్లి గ్రామ అధ్యక్షులు విష్ణువర్ధన్ యాదవ్, వెంకటేశ్వర్లు , గుంటి సుధాకర్, రాజు, శివ నాగరాజు, బాలస్వామి, వెంకటేశ్వర చారి, గంట్రావుపల్లి గ్రామ యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

నవతెలంగాణ 3

నాగర్ కర్నూల్

శనివారం | అక్టోబర్ 14, 2023 | www.navatelangana.com

సర్వసభ్య సమావేశం అయిందనిపించారు

ఊరుకొండ : మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో ఎంపీపీ బక్క రాధజంగయ్య అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం అరకొరగా హాజరైన ప్రజాపతినిధులతో అయ్యిందనిపించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ సమావేశంలో మంచినీరు, వైద్యం తదితర అంశాలపై అధికారులు నివేదికలు ఇచ్చారన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున తదుపరి జరగబోయే సమావేశంలో అన్ని అభివృద్ధి అంశాలపై క్షుణ్ణంగా చర్చ జరుపబడుతుందన్నారు. తదు పరి సమావేశం ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత నిర్వహించాలని తెలుపుతూ ముగించారు. కార్యక్రమంలో కో-ఆప్షన్ ఖలీల్ పాషా, ఎంపీడీవో ప్రభాకర్, ఎంపీఓ వెంకటేష్, మండలంలోని



వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీ గోపాల్ గుప్తా, సర్పంచ్ ఆంజనేయులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

రైతులు నిబంధనలు పాటించాలి

- అదనపు కలెక్టర్ కె.సీతారామారావు
- పత్తి, వరి కొనుగోళ్లకు పక్క ఏర్పాట్లు చేయాలి



కందనూలు : పత్తి రైతులు పత్తిని అమ్మేటప్పు అధికారులు సూచించిన నిబంధనలు పాటించాలని అదనపు కలెక్టర్ కే.సీతారామారావు అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని తన చాంబర్లో పత్తి కొనుగోళ్లపై మార్కెటింగ్ సీసీఐ, రవాణా శాఖల అధికారులు, జిన్నింగ్ మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. 2023-24 సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం పత్తి క్వింటాల్‌కు రూ.7,020 కనీస మద్దతు ధర ప్రకటించిందన్నారు. సీసీఐ కొనుగోలు కేంద్రాలకు పత్తిని అమ్మకానికి తీసుకువచ్చేటప్పుడు ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ పుస్తకం, పట్టా పహాని జిరాక్స్ కాపీలని తీసుకురావాలన్నారు. పత్తిని శుభ్రపరిచి తేమశాతం 8 నుంచి 12లోపు ఉండేటట్లుగా చూసుకోవాలన్నారు. జిన్నింగ్ మిల్లు యాజమాన్యాలు, సీసీఐ అధికారులు రైతుల నుంచి కొనుగోలు చేయాలన్నారు. జిల్లాలో పత్తి కొనుగోళ్ల పారదర్శకంగా జరగాలన్నారు. అనంతరం వరి కొనుగోళ్లపై సమావేశం నిర్వహించారు. జిల్లాలో 2లక్షల మెట్రి టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసేందుకు 230 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. డీఆర్‌డీఏ నుంచి 15 వరి కొనుగోలు కేంద్రాలు, పీయస్ఈస్ నుంచి 215 వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఏ గ్రేడ్ క్వింటాలు వరికి రూ.2,203 మద్దతు ధర, రెండో రకానికి క్వింటాలుకు రూ.2,183 ఉన్నట్లు ఆయన తెలిపారు. నవంబర్ నుంచి జరిగే వరి కొలుకోళ్లకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో జయకుమార్ సీసీఐ డిప్యూటీ మేనేజర్, మార్కెటింగ్ అధికారిని బాలమని, ఆర్డీవో ఎర్రిస్వామి, ఇన్చార్జి డీఎస్ఓ స్వామి కుమార్, డీసీఓ ప్రత్యనా యక్, పీడీ డీఆర్‌డీఏ నర్సింగరావు, ఫైర్ ఆఫీసర్ కృష్ణమూర్తి, అధికారులు, జిన్నింగ్ మిల్లుల ప్రతినిధులు పాల్గొన్నారు.



జోనల్ స్థాయి క్రీడలు ప్రారంభం

నవతెలంగాణ-అచ్చంపేట



సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో తెలంగాణ 9వ జోనల్ స్థాయి క్రీడలను జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ శనివారం ప్రారంభించారు. దిరాకర్లను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ ఆటలు శారీరిక ధృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయన్నారు. ఆటలతో పాటు చదువుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఆటలు ప్రశాంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్ఓ తిరుమలరావు, ఆర్‌సీఓ వనజ, సీఐ అనుదీప్, పాఠశాల ప్రిన్సిపాల్ రాములు, రీజినల్ స్పోర్ట్స్ ఆఫీసర్ వెంకటేశ్వర్లుఉన్నారు.

రాబోయేది మన ప్రభుత్వమే : ఎమ్మెల్యే

నవతెలంగాణ-అచ్చంపేట రూరల్

అచ్చంపేట, తెలంగాణలో మళ్లీ రాబోయేది మన ప్రభుత్వమేనని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు అన్నారు. శుక్రవారం పట్టణంలో ఏర్పాటు చేసిన అచ్చంపేట మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా ముచ్చటగా మూడవసారి మనమే గెలుస్తామన్నారు. హ్యాట్రిక్ విజయంతో తెలంగాణలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. అరవై యేండ్ల పాలనలో చేయని అభివృద్ధి, సంక్షేమం కేవలం తొమ్మిదిన్నర సంవత్సరాలలో చేసి చూపించామన్నారు. ప్రజల కోసమే కృషి చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ హయాంలో అభివృద్ధి చేయకుండా మొత్తం డబ్బులను దోచుకున్న ఘనత వంశీకృష్ణదని మండిపడ్డారు. ఆస్పత్రికి వచ్చే నిరుపేద ప్రజలను మభ్యపెట్టి అడ్డగోలుగా డబ్బులు వసూలు చేస్తున్నారని విమర్శించారు. డాక్టర్లని చెప్పుకోవడం తప్ప ప్రజలకు సేవ చేయడం లేదని ఎద్దేవా చేశారు. మా ప్రభుత్వం ప్రతి ఒక్కరి సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు పోకల మనోహర్,





మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నర్సింహగౌడ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అరుణ, ఎంపీపీ శాంతాబాయి, లోక్యనాయక్, మండల అధ్యక్షుడు పర్వతాలు ముదిరాజ్, పీఏసీఎస్ చైర్మెన్ రాజిరెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు రాజేశ్వర్ రెడ్డి, కౌన్సిలర్లు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



'దివ్యాంగులను పింఛన్లకే పరిమితం చేశారు'

కల్వకుర్తి : దివ్యాంగులకు సంక్షేమ పథకాలు వర్తింప చేయకుండా కేవలం పింఛన్లకే పరిమితం చేశారని దివ్యాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు సాజిద్ అలీ ఆవేదన వ్యక్తం చేశారు. కల్వకుర్తి పట్టణంలో శుక్రవారం దివ్యాంగుల సంక్షేమ సంఘం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ పార్టీల నాయకులు దివ్యాంగుల పట్ల వివక్ష చూపుతున్నారన్నారు. రాజకీయ పార్టీల నాయకులకు గుణపాఠం చెప్పేందుకు రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో కల్వకుర్తి నియోజకవర్గం నుంచి దివ్యాంగుల సంక్షేమ సంఘం నుంచి అభ్యర్థిని నిలబెడతామన్నారు. కార్యక్రమంలో నాయకులు బొడ్డు శంకర్, కృష్ణ, యాదయ్య, స్వామి, మల్లేష్, తిరుపతి రెడ్డి, శ్రీనివాసులు, శేఖర్, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా బతుకమ్మ సంబరాలు





నవతెలంగాణ-అచ్చంపేట రూరల్

ప్రభుత్వ డిగ్రీ కళాశాల అమ్రాబాద్ యందు శుక్రవారం కళాశాల ప్రాంగణంలో మహిళా సాధికారత విభాగం కన్వీనర్ డాక్టర్ కె.రాధా ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సుధారాణి హాజరై విద్యార్థులు చేసిన బతుకమ్మలను పూజించి విద్యార్థులతో కలిసి బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పువ్వులను పూజించే సంస్కృతి చాలా ప్రముఖమైనదన్నారు. ఇది చాలా ప్రాముఖ్యత కలిగిన సంస్కృతి మన భావితరాలకు అందించి వాటి యొక్క ప్రాముఖ్యతను తెలపాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ మదన్మోహన్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ పూలవలె స్వచ్ఛమైన మనసును కలిగినవారై తల్లిదండ్రులకు ఎలాంటి మచ్చ తీసుకురాకుండా బతుకమ్మ తయారీలో పువ్వులను అమర్చిన పద్ధతిలో విద్యార్థులు కూడా తన జీవితంలో ఒక్కొక్క మెట్టు ఎదుగుతూ అత్యున్నత శిఖరాలకు ఎదగాలన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

బల్మూరు : మండల పరిధిలోని శ్రీ ఉమా మహేశ్వరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల కొండనాగులల్లో శుక్రవారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్.రామచంద్రం మాట్లాడుతూ కళాశాలలో బతుకమ్మ సంబరాలు నిర్వహించుకోవడం ఎంతో ఉత్సాహమైన సంబరమన్నారు. కళాశాల విద్యార్థులు బతుకమ్మ సంబరాలను తెలుసుకోవలసిన అవసరం ఉందని



తెలంగాణలో ప్రత్యేకమైన ఈ బతుకమ్మ ఉత్సవాలు ప్రాముఖ్యత కలిగి ఉన్నాయన్నారు. కార్యక్రమంలో మహిళ సాధికారత విభాగం ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ ముంతాజ్ బేగం, రవి పరంగి, వెంకటయ్య, సిబ్బంది జాన్ బాబు, దూప్ సింగ్, వెంకటయ్య, అశోక్ కుమార్, లక్ష్మణ్ గౌడ్, కృష్ణ గోపాల్, బాలరాజు, శివకుమార్, మల్లయ్య, కిరణ్‌కుమార్, నరసింహరావు, అశోక్‌కుమార్, నరసింహ, లక్ష్మణస్వామి, ఫర్జానా బేగం, లలిత, రేణుక, చాంద్‌బి, విద్యార్థినీ విద్యార్థులు ఉన్నారు.

తెలకపల్లి : మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు, నిర్వహించిన తెలంగాణ సాంప్రదాయ పండుగ బతుకమ్మ సంబరాలు అందరినీ అలరించాయి. ఉదయం నుంచి విద్యార్థులు రకరకాల పూలతో బతుకమ్మను తయారుచేసి గురుకుల పాఠశాల ప్రాంగణంలో బతుకమ్మ ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించి బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. బతుకమ్మ సంబరాలు నిర్వహించిన విద్యార్థినిలను పాఠశాల ప్రిన్సిపల్ కె.సాయిలత, ఉపాధ్యాయులు అభినందించారు. అనంతరం బతుకమ్మను స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డిజిటల్ ఐడి కార్డుల నమోదులో అలసత్వం తగదు

- జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా కె.సుధాకర్ లాల్

నవతెలంగాణ-కందనూలు

పల్లే దవాఖాన వైద్యులకు (ఎమ్ఎల్ఎచ్‌పి) జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో శుక్రవారం ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా.కె.సుధాకర్ లాల్ మాట్లాడుతూ పల్లె దవాఖాన పరిధిలోని ఆయుష్మాన్ భారత్ డిజిటల్ ఐడి కార్డుల నమోదులో మరింత వేగవంతం చేయాలన్నారు. ప్రతి పౌరుడికి డిజిటల్ ఐడి క్రియేట్ చేయలని వైద్య సేవల నాణ్యత విషయంలో రాజీ పడోద్దన్నారు. అన్ని రకాల వైద్య సేవలు డిజిటల్ రూపంలో నమోదు అవ్వడం ద్వారా నాణ్యమైన వైద్య సేవలు పౌరులకు అందించడం జరుగుతుందన్నారు. పల్లె దవాఖాన పరిధిలోని గర్భిణీల సమాచారాన్ని ఎప్పటికప్పుడు కేసీఆర్ కిట్‌లో నమోదు చేయలని, దీర్ఘకాలిక రోగులకు అందించే సేవలను ఎప్పటికపుడు ఎన్‌సీడీ వెబ్‌సైట్‌లో నమోదు చేయలని



విధుల నిర్వహణలో ఏ విధమైన అలసత్వం ప్రదర్శించిన శాఖ పరమైన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా.రవి కుమార్, ప్రోగ్రామ్ అధికారులు డా.ప్రదీప్, రెనాయ్యా, డా.శివ, ఎపిడమాలజిస్ట్ డా. ప్రవలిక, సిఎచ్ఓ. అశోక్ ప్రసాద్, సందీప్, వైద్య అధికారులు పాల్గొన్నారు.

టీడీపీ హయాంలోని రాష్ట్రం అభివృద్ధి

- జిల్లా అధ్యక్షుడు డాక్టర్ పగడాల శ్రీనివాసులు



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

తెలుగుదేశం పార్టీ హయాంలోనే రాష్ట్రం అభివృద్ధి చెందిందని, ఒక్కసారి బీసీ అభ్యర్థిని గెలిపించి మీరు కొల్లాపూర్ నియోజకవర్గం కోటపై తెలుగుదేశం పార్టీ జెండాను వేరేవేద్దామని తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పగడాల డాక్టర్ శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చిన్న కారుపాముల, లక్ష్మాపురం, దేవినేనిపల్లి గ్రామాలలో ఆయన గ్రామాలలోని ప్రజలతో మమేకమవుతూ నిత్యం వారికీ అందుబాటులో ఉండడానికి చేపట్టిన ప్రజల వద్దకు పగిడాల కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మైబూస్, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గోపాల నాయుడు, సాయి ధీరత్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ సుధాకర్ కొనమోని సత్యనారాయణ, కొనమోని వెంకటయ్య, కష్ణ ,అజయ్, మన్యం గౌడ్, స్వాములు, రాకేష్ యాదవ్, చంద్రశేఖర్ గౌడ్ ,జగదీష్ గౌడ్ పాల్గొనారు.

పరిసరాల పరిశుభ్రతతోనే రోగాలు దూరం

- బ్యాంక్ మేనేజర్ పరమేశ్వర్

నవతెలంగాణ- తెలకపల్లి

పరిసరాల పరిశుభ్రతతోనే రోగాలు దూరం అవుతాయని ఏపీజీవీబీ బ్యాంక్ మేనేజర్ పరమేశ్వర్ అన్నారు శుక్రవారం మండల పరిధిలోని కార్వంగ గ్రామంలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో నాబార్డ్ వారి సౌజన్యంతో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని గ్రామంలోని శివాలయం ప్రాంగణం దగ్గర గ్రామ సర్పంచ్ పెద్దలు మరియు బ్యాంక్ సిబ్బంది కలిసి పరిసరాల పరిశుభ్రత నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో మన వీధులలో చెత్త లేకుండా శుభ్రంగా ఉంచుకుంటే ఎలాంటి రోగాలు రాకుండా ఉంటాయని అందరూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాజుల లక్ష్మి దేవమ్మ స్వామి, ఉప సర్పంచ్ అమరేందర్ రెడ్డి కే రమణ రెడ్డి మాజీ సర్పంచ్ శేఖర్ రెడ్డి



కావాలికాశన్నతోకల శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచ్ లు చిన్న జంగయ్య, దెంది రాంరెడ్డి, పరశురాముడు, గ్రామ పెద్దలు డి .ఆనంద్ రాగి సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ,రాము స్వేరో, చింత వెంకటయ్య గాజుల చందు, గాజుల నారాయణ, సామ కుర్మయ్య అజ్జు, మాధవాచారి,మొగులాల్ మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.



నక్షా బాట, భూ ఆక్రమణపై ఫిర్యాదు..

వెల్దండ : మండల కేంద్రంలోని వెంచర్ నిర్వాహకులు నక్ష బాటను, ప్రభుత్వ భూమి ఆక్రమణపై తహసిల్దార్ రవికుమార్‌కు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటయ్య గౌడ్, నాయకులు చంద్రమోహన్ రెడ్డి, జోగయ్య, శీను, రమేష్, భరత్‌లు ఫిర్యాదు చేశారు. సర్వే నెంబర్ 705లో ఆక్రమణకు గురవుతున్న భూమిని కాపాడాలని వారు వినతిపత్రంలో కోరారు.

తల్లిదండ్రులు గర్వించేలా ఎదగాలి

బిజినేపల్లి : తమ తల్లిదండ్రులు గర్వపడేలా క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎస్.విద్యారాణి విద్యార్థులకు పిలుపునిచ్చారు. శుక్రవారం బిజినపల్లి మండలం పాలెం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న నూతన విద్యార్థులకు తృతీయ సంవత్సర విద్యార్థులు స్వాగత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ ఎస్.విద్యారాణి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉన్నత లక్ష్యం చేరుకోవడానికి చదువుకునే మార్గంలో ఎన్నో అవతారాలు ఎదురవుతాయని వాటన్నింటినీ ఎదుర్కోవాలన్నారు. కళాశాలలో చదువుతోపాటు వ్యక్తిత్వ వికాసం, కెరీర్ గైడెన్స్ ఉమెన్స్ ఎంపవర్మెంట్ పవర్, ఎన్ఎస్ఎస్, యోగా వంటి వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో అధ్యాపక బృందం సుష్మ, నాగరాజు, శివ, రాధాకుమారి, స్వప్న, నాగలింగం, రామకృష్ణ, రవికుమార్, రమేష్, ప్రవళిత, కృష్ణ తేజ, మనోజ్, హమీద్, మహేశ్వర్, యాదగిరి, అధ్యాపకేతర బృందం యాదగిరి, కురుమయ్య, బాలస్వామి, అక్బర్, గణేష్, నాగేష్, మాసూం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం..



తిమ్మాజిపేట : కాంగ్రెస్ జిల్లా నాయకులు కూచుకుల్ల రాజేష్ రెడ్డి బాధిత కుటుంబాలకు శుక్రవారం ఆర్థిక సహాయం అందజేశారు. మండల పరిధిలోని అప్పాజీపల్లి గ్రామానికి చెందిన లింగమయ్య, కోడుపర్తి రాగి ఉషయ్య అనే వ్యక్తు లు ఇటీవల ఆత్మహత్య చేసుకున్నారు. విషయాన్ని కాంగ్రెస్ కార్యకర్తల ద్వారా తెలుసుకున్న డాక్టర్ రాజేష్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులు ఎల్లమ్మ రాగి కమలమ్మలకు రూ.10వేల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అలాగే అదేవిధంగా రోడ్డు ప్రమాదంలో గాయపడిన అప్పాజీపల్లికి చెందిన జల్లి పెద్ద హుస్సేనయ్య కుటుంబ సభ్యులకు రూ.5వేలు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిలుక భాస్కర్ రెడ్డి, మనోహర్ రెడ్డి, వివేక్ రెడ్డి, కోడుపర్తి సురేందర్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, దామోదర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, చంద్రమౌళి గౌడ్, మైపాల్ రెడ్డి ఉన్నారు.

ప్రజల సంక్షేమమే ధ్యేయం

• ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో శుక్రవారం కేటీదొడ్డి మండల పరిధిలోని కుచినెర్ల గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు రవి , బసపురం నరసింహులు వడ్డే రాజు , ఆర్. గోవిందు, నర్సింహులు , అహజి ,గణేష్, సాహిబ్ , భీమేష్ ఆంజ నేయులు , తిమ్మప్ప , డ్రైవర్ కృష్ణయ్య , తెలుగు వీరేష్ , తెలుగు సురేష్ , శివ ,రాకేష్ , మైబు, రాజు, గోపాల్ డోలు సిద్ధప్ప కురువ గోవిందు ఓబు లేష్, జయమ్మ అమరేష్ వీరేష్ అశోక్ , రాముడు , ప్రవీణ్, వీరేశ్, పెద్ద అం జి, నర్సిములు , రమేష్, వెంకటేశ్, కృష్ణ, రామకృష్ణ , కృష్ణ, దేవేందర్, కృష్ణ, నవీన్, నర్సింహులు, అంగడి నర్సింహులు ఆ పార్టీలను విడిచి శుక్రవారం బీఆర్ ఎస్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లోకి చేరా రు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన వారు బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షుడు చెన్నయ్య, బీఆర్ఎస్ నాయకులు వెంకటేష్, పెద్ద కృష్ణ, కారం కృష్ణ, వడ్డే కృష్ణ, బ్రహ్మయ్య, ఆంజనేయులు, రామకృష్ణ , సుధాకర్, దేవేందర్, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు .

బడి బయటి పిల్లలను .. బడిలో చేర్పించాలి : ఎంఈఓ



గట్టు : బడిలో నాణ్యమైన విద్యను అందించాలని, బడి బయటి పిల్లలను బడిలో చేర్పించాలని గట్టు మండల విద్యాశాఖ అధికారి కొండారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయంలో గట్టు, కేడిదొడ్డి మండలంలోని పనిచేస్తున్న ఎంబీఏ ఎస్ ఫౌండేషన్ కార్యకర్తలకు మూడు రోజుల శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ వీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కేటీదొడ్డి , గట్టు మండలాల వాలంటీర్లకు క్రిమిడియల్ బోధనపై ఏర్పాటు చేసిన మూడు రోజుల శిక్షణ సందర్భంగా రెండు మండల విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ బడి బయటి పిల్లలను బడిలో చేర్చుకుంటామని అన్నారు. అదేవిధంగా గద్వాల జిల్లా సెక్టోరియల్ ఆఫీసర్ పిల్లలందరూ బడిలో ఉండాలని తల్లిదం డ్రులందరూ బడికి పంపించాలని కోరారు. తల్లిదండ్రులకు చదువుపై అవగాహన కల్పించాలని కార్యకర్తలకు సూచించారు. మూడు రోజుల శిక్షణా కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు తెలుగు సబ్జెక్టు రిసోర్స్ పర్సన్ ,ఎంబీఎస్ ఫౌండేషన్ మండల కన్వీనర్ అంబయ్య, వివిధ గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటు హక్కు కల్పించాలి



గట్టు : 18ఏళ్లు నిండిన వారికీ ఓటు హక్కు కల్పించాలని తహసీల్దార్ ధనంజయ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బీఎల్వోల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రతి బీఎల్ఓ ప్రతి ఇంటికి వెళ్లి వారి పేర్లను సరిచేయాలన్నారు. 18 సంవత్సరాలు నిండి న వారికి ఓటు హక్కు కల్పించాలని సూచించారు. ఏమైనా పేర్లు తప్పులు ఉంటే వాటిని సరి చేయాలన్నారు. ఈ నెల 31 వరకు కొత్తవారికి కూడా ఓటర్లుగా నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ రవికుమార్ , వివిధ గ్రామాల బీఎల్వోలు పాల్గొన్నారు.

దేవీ శరన్నవరాత్రులకు ముస్తాబు



నారాయణపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని సుభాష్ రోడ్‌లో వెలసిన శక్తిపీఠంలో దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలకు ముస్తాబు చేస్తున్నట్లు శక్తిపీఠం నిర్వాహకులు స్వామి శాంతానంద్ పురోహిత్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బ్రహ్మోత్సవాలు అక్టోబర్ 15వ తేదీ నుంచి 24వ తేదీ వరకు వైభో గంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాలలో సామూహిక కుంకుమార్చన, అమ్మవారికి ఒడిబియ్యం, సామూహిక అక్షరా భ్యాసం, పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

ధ్రువపత్రాల పరిశీలన



నారాయణపేటటౌన్: కానిస్టేబుల్ రాత పరీక్షలలో ఎంపికైన అభ్యర్థుల ధ్రువపత్రాలను జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో శుక్రవారం అదనపు ఎస్పీ నాగేంద్రుడు ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ పరిశీలనలో 99 మంది అభ్యర్థులకు మొత్తం అభ్యర్థులు హాజరై నట్లు తెలిపారు. అందరి సర్టిఫికెట్ల పరిశీలన క్షుణ్ణంగా పరిశీలించి అటెస్టేషన్ సర్టిఫికెట్‌లను సబ్మిట్ చేయడం జరిగిందని తెలిపారు. తదుపరి ఎస్బీ, ఎంక్వ యిరీ, మెడికల్ టెస్టులు త్వరలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శేఖర్ బాబు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

నారాయణపేట ఎస్పీగా యోగేష్‌గౌతమ్



నారాయణపేటటౌన్ : నారాయణపేట నూతన ఎస్పీగా యోగేష్ గౌతమ్‌ను నియమిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. శనివారం ఎస్పీగా పేట జిల్లా బాధ్యతలు తీసుకోనున్నారు. ఇక్కడ ఎస్పీగా విధులు నిర్వహించిన ఎన్. వెంకటేశ్వర్లును ఎన్నికల అధికారులు బదిలీ చేశారు. ప్రస్తుతం ఎన్నికల విధులు డీఎస్పీ కే సత్యనారాయణ నిర్వహిస్తున్నారు.

కేటీఆర్‌కు వినతి



ఉండవల్లి : అల్లంపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ టికెట్ ఎమ్మెల్యే అబ్రహంకి ఇవ్వొద్దని అలంపూర్ నియోజవర్గ అసమ్మతి వర్గీయులు శుక్రవారం కేటీఆర్‌కు హైదరాబాదులో ప్రగతి భవ నంలో ఫిర్యాదు చేసినట్లు చల్లా వర్గీయులు పేర్కొన్నారు. ఎమ్మె ల్యేగా ఉన్నప్పుడు అభివృద్ధి, సంక్షేమ పథకాలు పేదలకు అంది ంచడంలో పూర్తిగా విఫలమయ్యారని పేర్కొన్నారు. ఈ సారి ఆయ నకు టికెట్ ఇస్తే గెలవడం కష్టంగా ఉంటుందని, చల్లా వెంకట్రామిరెడ్డి ఎమ్మెల్సీ అభ్యర్థి గుర్తింపు ఇచ్చిన వ్యక్తికి టికెట్ ఇవ్వాలని నియోజవర్గ నాయ కులు కోరుతున్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు, చల్లా అభిమానులు , స్థానికులు పాల్గొన్నారు.

చదువులో రాణించాలి : కలెక్టర్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

సమాజంలో ఆడపిల్లలకు చదువే ఆధారమని, బాలికలు ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా ఐడీఓసీ సమావేశం హాల్‌లో శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాస్‌తో కలిసి పాల్గొని మాట్లాడుతూ సమాజంలో మహిళలపై కొన్ని దుష్టాచారాలు కొనసాగుతున్నాయని వాటిని నిరోధించాలన్నారు. బాలికలు ఉన్నత చదువులు చదవాలన్నారు. చదువుతో పాటు ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలన్నారు. తను ఐదవ తరగతి చదివే సమయంలో తన తల్లి చెప్పిన మాటలను స్ఫూర్తిగా తీసుకొని ఐఏఎస్ చదివానని పేర్కొన్నారు. చదువుతో పాటు స్కిల్ డెవలప్‌మెంట్‌తో చదువులో ముందుకు సాగాలన్నారు. కిశోర బాలికలు పౌష్టికాహారం తీసుకో వాలని, రక్తహీనత లేకుండా చూసుకోవాలన్నారు. నేటి బాలికలే రేపటి మహిళలని వారు ఆరోగ్యంగా ఉంటేనే రేపటి సమాజం ఆరోగ్యంగా ఉంటుందని సూచించారు. బాలికలు చదువులో ముందుండాలన్నారు. బాలికల విద్యకు ప్రభుత్వం కేజీబీవీ పాఠశాలలు కళాశాలలో నెలకొల్పడం జరిగిందన్నారు. అదనపు కలెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ఆడపిల్లలను కూడా బాగానే చదివిస్తున్నారని ,తల్లిదండ్రుల కోరిక మేరకు ప్రతి విద్యార్థి ఉన్నత చదువులు చదవాలన్నారు. కొన్ని దేశాలలో మహిళలకు చదువు దూరం చేశారని, మనదేశంలో అన్నింట్లో మహిళలు ముందంజలో ఉన్నారని అన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లల చదువు తదితర అలవాట్లను గమనించాలన్నారు. బాల్యవివాహాలు చేయరాదన్నారు. 18 సంవత్సరాలలోపు పిల్లలను పనిలో పెట్టుకోరాదన్నారు. గ్రామాలలో వీసీపీసీ ద్వారా సమావేశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఓటు హక్కుపై మాట్లాడుతూ వారి వారి ఇళ్లల్లో 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరిని ఓటర్లుగా నమోదు చేయించాలన్నారు. ఈ సందర్భంగా స్వీప్ నోడల అధికారి రమేష్ బాబు, ఇంటర్ మీడియాట్ కో ఆర్డినేటర్ హృదయరాజు ,డాక్టర్ సిద్ధప్ప, డీసీఓ సహదేవ్, , భరోసా అధికారి ఎస్సై రమాదేవి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారులు ముసాయిదా బేగం మాట్లాడారు. ఇంటర్ విద్యార్థినులు మౌనిక, అఖిల, తేజస్విని వారివారి అభిప్రాయాలు తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి . గెలుపొందిన వారికీ మెమెంటోలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఏ ఎల్ డీ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు, ఐసీడీఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చిన్నపిల్లల సంరక్షణకు క్రష్‌రూమ్ ..

జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాల్లో పనిచేసే మహిళలు తమ 5 సంవత్సరాల వయస్సు ఉన్న చిన్నపిల్లల సంరక్షణకు క్రష్ రూమ్ ఉన్నదని ,మహిళా ఉద్యోగులు వారి పిల్లల సంరక్షణకు వదిలీ పెట్టవచ్చని కలెక్టర్ వల్లూరు క్రాంతి సూచించారు. శుక్రవారం ఐ డీఓసీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని క్రష్ రూమ్‌ను కలెక్టర్ పరిశీలించారు. క్రష్ రూమ్ లో చిన్నారులకు ఆడుకోవడానికి ఆట వస్తువులు, పిల్లలను చూసుకోవడానికి ఆయాలు ఉంటారని , వారి సంరక్షణలో సాయంత్రం వరకు చిన్నారులను ఇక్కడ వదిలి పెట్టవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో పని చేసే మహిళా ఉద్యోగులు ఈ క్రష్ రూమ్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అపుర్వ్ చౌహాన్, శిశు సంక్షేమ శాఖ అధికారిని ముసాయిదా బేగం, అంగన్ వాడీ సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

అక్రమాలపై ఫిర్యాదు చేయండి : అదనపు కలెక్టర్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

పౌరులుగా ఎన్నికల్లో అక్రమాలపై ఫిర్యాదు ఇవ్వాలను కుంటే సీ-విజిల్ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలని జిల్లా రిటర్నింగ్ అధికారి, అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ అన్నారు. శుక్రవారం ఐ డీ ఓ సీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో గద్వాల్ , అలంపూర్ నియోజకవర్గాల్లోని సీ-విజిల్ యాప్‌ను వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ రూపొందించిన ' సి-విజిల్' అనే మొబైల్ యాప్ ఫోన్‌లో గూగుల్ ప్లే స్టోర్ ద్వారా ఆండ్రాయిడ్ మొబైల్ నందు డౌన్ లోడ్ చేసుకొని, దానిలో ఉల్లంఘనకు సంబంచిన ఫోటో ఒకటి తీసి దానిని యాప్‌లో అప్లోడ్ చేసి ఫిర్యాదు చేయవచ్చునని, ఈ యాప్ ద్వారా ఎవరైనా డబ్బు ఆశా చూపిన, ప్రలోభ పెట్టిన, మద్యం సరఫరా చేసిన, నేరపూరిత చర్యలతో భయ భ్రాంతులకు గురి చేసిన, ఓటర్లను పోలింగ్ కేంద్రాలకు రవాణా చేసిన, లెక్కకు మించి ఖర్చు చేసిన, మత పరమైన ప్రసంగాలు చేసిననూ, నకిలీ వార్తలను తెలియ చేసిననూ ఫిర్యాదు తాజాగా తీసిన ఫోటోలు, వీడియోల ద్వారా పిర్యాధు చేయవచ్చునని, ఎక్కడైతే ఎన్నికల కోడ్ ఉల్లంఘన జరిగిందో దానికి సంబంధించిన ఫొటో లేదా వీడియో తీసి యాప్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో నాయకులతో కూడిన ఫ్లెక్సీలు, ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే కార్యక్రమాలు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద ప్రజాప్రతినిధుల ఫొటోలు, ఇలాంటి కోడ్ ఉల్లంఘనలకు పాల్పడితే వాటిని యాప్‌లో ఒక్క క్లిక్‌తో అప్‌లోడ్ చేయవచ్చని తెలిపారు. .సి-విజిల్ యాప్‌లో అప్‌లోడ్ చేసిన ఫిర్యాదులను 5 నిమిషములలో జిల్లా ఎన్నికల అధికారి నియంత్రణలో గల మానిటరింగ్ సెల్ కు తెలుస్తుంది. ఆ తర్వాత 5 నిమిషములలోపు క్షేత్ర పరిశీలన అధికారి అయిన యం.సి.సి./ ఎఫ్.ఎస్.టి. వారికి విచారణ నిమిత్తం పంపబడుతుందన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ టీం 15 నిమిషాలలో ఫిర్యాదులో తెలిపిన స్థలానికి చేరుకొని క్షేత్ర విచారణ చేసి 30 నిమిషాలలో యాప్ నందు తమ నివేదికను సంబంధిత రిటర్నింగ్ అధికారి పంపాలన్నారు . రిటర్నింగ్ అధికారి 50 నిమిషాల్లో నివేదికను పరిశీలించి ఎన్నికల నియమావళి ఉల్లంఘన జరిగినట్లయితే చట్ట రీత్యా చర్య తీసుకొంటామని తెలిపారు. లేనిచో అట్టి ఫిర్యాధు మూసివేయబడుతుందని, ఒకవేళ రిటర్నింగ్ అధికారి పరిధిలో కాకపోతే తదుపరి చర్య నిమిత్తం జిల్లా ఎన్నికల అధికారికి పంపబడుతుందని అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సీ -విజిల్ 24 గంటలు పర్యవేక్షణ కొనసాగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఎంప్లామెంట్ అధికారి ప్రియాంక, నోడల్ ఆఫీసర్స్, ఎఫ్.ఎస్.టీ టీం మెంబెర్స్, కంట్రోల్ రూమ్ టీం మెంబెర్స్ తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీలో పట్టుబడ్డ నగదు



ఉండవల్లి : ఎన్నికల నిబంధనల ప్రకారం తెలంగాణ సరిహద్దు పుల్లూరు పరిధిలోని టోల్గేట్ వద్ద వాహనాల తనిఖీల్లో భాగంగా శుక్రవారం రూ.4 లక్షల 68 వేలు పట్టుబడినట్లు ఎస్సై బాలరాజు తెలిపారు. పోలీస్ వివరాలకు వెళ్తే. మోటార్ వెహికల్ తనిఖీల్లో భాగంగా నగదు సొమ్మును లభించినట్లు తెలిపారు. డబ్బులు పరిశీలించగా నిర్మల్ రెడ్డి కిరణ్ ఆంధ్రప్రదేశ్ నుంచి హైదరాబాద్‌కు వ్యాపార నిమిత్తం తీసుకెళ్తున్నట్లు తెలిపారు. నగదు సొమ్ము పై ఎలాంటి బిల్లు లభించకపోవడంతో ఆ సొమ్మును సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో భాగంగా మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ సిగ్నల్ కానిస్టేబుల్ , పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

• కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, జెడ్పీ చైర్‌పర్సన్ సరిత



గట్టు : కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం అని కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, జడ్పీ చైర్ పర్సన్ సరిత అన్నారు. శుక్రవారం తిరగబడదాం - తరిమికొడదాం కార్యక్రమంలో భాగంగా మండలంలోని యర్సన్‌దొడ్డి, సుల్తాన్‌పురం గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి జెడ్పీ చైర్ పర్సన్ సరితమ్మ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీ సంక్షేమ పథకాలను ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సరితకు ఆయా గ్రామాల నాయకులు ఘన స్వాగతం పలికారు. గ్రామాల్లోని పురవీధులలో తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇంటింటికీ తిరిగి బీఆర్ఎస్, బీజేపీల అక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ సుల్తాన్ అంటే రాజు అనే అర్థం అని, సుల్తాన్ పురం గ్రామం చూస్తే అలాంటి అభివృద్ధి ఇక్కడ జరుగలేదన్నారు. ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ హయాంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు, ఆరోగ్య శ్రీ, పింఛన్, ఉద్యోగ అవకాశాలు తదితర సంక్షేమాలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అమరావాయి కృష్ణారెడ్డి, మహానంది రెడ్డి, పాతపాలెం శ్రీనివాస్ గౌడ్, లత్తిపురం వెంకట్రామిరెడ్డి, నందిన్నె ఎంపీటీసీ గీతా, సుల్తాన్ పురం సర్పంచ్ రాజు, యర్సన్ దొడ్డి గోవింద్, ఆంజనేయులు, మిల్లు వీరన్న, సింగిల్ విండో డైరెక్టర్ సురేష్, శేషాద్రి, ఉలిగేప్ప, గిర్ని గోవింద్, ఆటో బజారీ, సుధాకర్, సత్యప్ప,శ్రీను, శివానంద,గోవింద్ రెడ్డి, పద్మరెడ్డి, చింతలకుంట జనార్దన్, విజయేంద్ర, నరసింహ, తిరుమల్, నరేష్, డబ్బా రాముడు, మల్లేష్ , జమ్మిచెడు రవి, రాముడు, కొండపల్లి ఈశ్వర్, గంజి రాము, గోపాల్, మునిగప్ప, దేవరాజు, రామకృష్ణ, నరసింహా, తిమ్మప్ప నాయక్, సైన్ నాయక్, ఆంజనేయులు, గోవింద్, మళ్ళపురం, మాధవ్, కురవ పల్లయ్య, ప్రభుదాస్, యర్సన్ దొడ్డి, సుల్తాన్ పురం గ్రామాల మహిళలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక..

గట్టు మండలంలోని నందిన్నె గ్రామానికి చెందిన బీఆర్ఎస్, బీజేపీలకు చెందిన దాదాపు 50 మంది కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సరితమ్మ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారిలో వెంకటేష్ నాయుడు, రాఘవేంద్ర, దాబా శ్రీనివాస్ గౌడ్, చికెన్ వీరన్న గౌడ్, తెలుగు శ్రీనివాస్, బస్వరాజు,ఈరన్న గౌడ్, నరేష్, రాజు,నరేష్, మహదేవ్, శ్రీనివాస్, వడ్డె నవీన్, మహాదేవమ్మ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో నందిన్నె ఎంపీటీసీ గీత, ఆనంద్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రాజశేఖరరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ సూరి, శేషాద్రి, శ్రీను, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

ఆధారాలు లేకుండా డబ్బును తీసుకువెళ్తే సీజ్

• కలెక్టర్ కోయ శ్రీ హర్ష



నారాయణపేటటౌన్ : సాధారణ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఆధారాలు లేకుండా రూ.50 వేలకు పైబడి నగదు తీసుకువెళ్తే అధికారులు సీజ్ చేస్తారని కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలి పారు. నగ దుకు సంబంధించిన ఆధారాలు ఉన్నచో ఆ డబ్బులకు సంబం ధించిన వారు కాన్స్టిట్యూషన్ ఆఫ్ డిస్ట్రిక్ట్ గ్రీవెన్స్ కమిటీ నారాయణపేట జిల్లా దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందుకు సంబంధించిన ఆధారాలను వారంలోపు అందజేయాలని, లేని పక్షంలో ఆదా యపు పన్ను శాఖకు బదిలీ చేయడం జరుగుతుందని కలెక్టర్ సూచించారు. రూ.50 వేల పైబడి నగదు సీజ్ చేసిన అధికారులకు వారంలోపు తగు ఆధా రాలు చూపని పక్షంలో ఇన్కమ్ టాక్స్ శాఖకు అప్పగించనున్నట్లు తెలిపారు. నారాయణపేట జిల్లా గ్రీవెన్స్ కమిటీలో జెడ్పీ సీఈవో జ్యోతి, కో- ఆపరేటివ్ అధికారి కోదండ రాములు, జిల్లా కోశాధికారి యాదగిరి ఉంటారని తెలిపారు.

పక్కాగా 'ఉపాధి హామీ' పథకాన్ని అమలు చేయాలి

• తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్



నారాయణపేటటౌన్ : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ పాలనలో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ అన్నారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి నిధులు కేటాయించడంలో, పనులు కల్పించడంలో వైఫల్యం చెందుతుందన్నారు.ఉపాధి హామీ చట్టానికి గత బడ్జెట్‌తో పోలిస్తే ఈ సారి 30 శాతం నిధులు తగ్గించి కూలీల కడుపు కొట్టిందన్నారు. సకాలంలో బిల్లులు రాక కూలీలు నిరాశ చెందుతున్నారు. వల సల నివారణకు గ్రామాల్లో ఉపాధి అవకాశాలు కల్పిం చాలని ఎన్నో పోరాటాల అనంతరం సాధించుకున్న ఉపాధి హామీని పక్కాగా అమలు చేయాలన్నారు. ఉపాధి హామీ కూలీలకు సంవత్సరానికి రూ.200 రోజులు పని కల్పించడంతో పాటు రోజుకు రూ.600ల చొప్పున చెల్లించాలని , సంవత్సరానికి కేంద్ర బడ్జెట్లో ఉపాధి హామీ పథకానికి రెండు లక్షల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. జాబ్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ కూలీ బంధు పథకం కింద నెలకు రూ.5,000ల చొప్పున ఇవ్వాలని, కూలి బీమా సౌకర్యం, పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు టెంటు, నీరు, మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో వినతి పత్రాన్ని కలెక్టర్ కార్యాలయ ఏవోకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బాలప్ప, జిల్లా నాయకులు శివ కుమార్, మల్లేష్, నర్సిములు, తిప్పన్న పాల్గొన్నారు.

పదోన్నతులు, బదిలీలు చేపట్టాలి

• ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి



కోస్గి : ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న ఉపాధ్యాయ పదోన్నతులు మధ్యలో ఆగిపోవడం ఎన్నికల కమిషన్ అనుమతితో విద్యాశాఖ అధికారులు పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు ఏవీఎన్ రెడ్డి కోరారు. శుక్రవారం జిల్లా అధ్యక్షులు షేర్ కృష్ణారెడ్డి అధ్యక్షతన మున్సిపాలిటీ కేంద్రంలో జరిగిన తపస్ జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ డీ ఏ లను,పీఆర్సీ అన్ని బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ ఉద్యోగుల పాలిట శాపంగా ఉన్న నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయ ఖాళీలు లేకుండా చూడాలని సూచించారు. ఉపాధ్యాయ సమస్యలపై సంబంధిత విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నానని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు హనుమంతరావు మాట్లాడుతూ పదోన్నతులకు నోచుకోకుండా ఇప్పటికే అనేకమంది ఉపాధ్యాయులు ఉద్యోగ విరమణ చేయడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు . సంబంధిత అధికారులు తగిన చొరవ తీసుకొని పదోన్నతులు ,బదిలీలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆడిట్ కన్వీనర్ గుంపు బాలరాజ్ , జిల్లా గౌరవ అధ్యక్షులు మల్లికార్జున్ , జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ , జిల్లా కోశాధికారి కిషోర్ కుమార్ , జిల్లా నాయకులు నాగరాజు , సీతారాములు, తిరుపతయ్య , తుల్జారాం, వెంకట్రాములు చంద్రకాంత్ , చెన్నయ్య, విశ్వే శ్వరయ్య వివిధ మండలాల అధ్యక్ష ,కార్యదర్శులు గిరిజ, అంజిలయ్య , వెంకటేష్ , రవీందర్ , విశ్వనాథ్ రెడ్డి , రవికుమార్ , శ్రీనివాస్ , రవీందర్ నాయక్ , అనంతయ్య, సురేష్ కుమా ర్ , జ్ఞానేశ్వర్‌లతో పాటు 100 మంది ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా తనిఖీలు

నారాయణపేటటౌన్ : సాధారణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో నారాయణపేట సీఐ రవిబాబు ఆధ్వర్యంలో ఎస్సై విజయ్ కుమార్, పోలీస్ సిబ్బంది నారాయణపేట మండలం జలాల్ పూర్ చెక్ పోస్ట్ వద్ద విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రవిబాబు మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఎవరూ కూడా డబ్బు, మద్యం, విలువైన వస్తువులు రవాణా చేయరాదని ఒక వేళ ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బు, మద్యం పంచిన సదురు వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. నారాయణపేట సర్కిల్ పరిధిలో రూ.50వేల కంటే ఎక్కువ డబ్బులు ఎవరు తీసుకు వెళ్లరాదని ఒకవేళ తీసుకువెళ్తే వాటికి తప్పనిసరిగా రసీదు తగిన పత్రాలు ఆధారంగా చూయించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

